www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 16, మార్చి 2025 పేజీలు: 04



# ఘనంగా ఐలమ్మ మనవడి సంతాప సభ

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 15:**

చాకలి ఐలమ్మ మనవడు, మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం దశదినకర్మ సంతాపసభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎస్ఎస్సి రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్లో హాజరై, చిట్యాల రామచంద్రం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిట్యాల రామచంద్రం పాలకుర్తి గ్రామానికి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడు. ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఆయన నాయకత్వంలో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. ప్రజల మిగతా 2లో..





# అధైర్యపడకండి.. అండగా ఉంటా..

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 15:**

అధైర్యపడవద్దని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి భరోసా నిచ్చారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహ్మద్ యాకుబ్ ఇటీవల గుండెపోటుతో హఠాత్ మరణం చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన గెలుపునకు యాకుబ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి, సామాజిక సేవలతో పాటు కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో తోడ్పాటునందిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ బానోతు గోపాల్ నాయక్, మిగతా 2లో..

# ఘనంగా హోలీ వేడుకలు

## బంజారా నాయక్ తండాలో సాంప్రదాయంగా సంబురాలు..



**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 15:**

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం జ్యోతి నాయక్ తండ, రాయలగండి తండా వాసులు కలిసి బంజారా సాంప్రదాయ హోలీ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారి సంప్రదాయాల ప్రకారం గ్రామ ప్రజలందరూ శుక్రవారం రోజున వారి సాంప్రదాయాల నృత్యాలతో ఊరు మొత్తం ఊరేగించి ప్రతి ఇంటి నుంచి కట్టెలు తెచ్చి వారి ఓలిని పేర్చడం జరిగి రాత్రి జాగారాలతో హోలీ పాటలతో నృత్యాలు డాన్సులు చేయడం జరిగినది. రాత్రి మొత్తము మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం 16, మార్చి 2025









## ఘనంగా చాకలి ఐలమ్మ

# మనవడు సంతాప సభ



(మొదటి పేజీ తరువాయి..)

మన్ననలను పొందిన నాయకునిగా ఆయన సేవలను గుర్తించాల్సిన అవసరం ఉంది. ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది అని ఉన్నారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గమాట్లాడుతూ. చిట్యాల రామచంద్రం పార్టీకి తక్కువ సమయంలోనే అత్యంత నమ్మకమైన నాయకుడుగా. ఆయన తన రాజకీయ జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమైనది. ఆయన తన పదవికాలంలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారు. ఆయన లేనిలోటును భర్తీ చేయడం అసాధ్యం. కానీ, ఆయన చూపిన మార్గంలో కొనసాగడం ద్వారా, ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారా నిజమైన గౌరవం అర్పించగలం. ఆయన కుటుంబానికి, మిత్రులకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్



పార్టీ నాయకులు, వివిధ పార్టీల, కులసంఘాల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని, రామచంద్రం గారికి తమ అంజలి అర్పించారు.

## అధైర్యపడకండి..

# అండగా ఉంటా..

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ ఎంపీపీ కల్పన రాజు, నాయకులు సల్లెండి సుధాకర్, మురళి గౌడ్, పొడిశెట్టి సైదులు, ఎస్టీసెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, ఎండీ ముక్తార్ పాషా, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.









# ఘనంగా హెూలీ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి..)

పడుకోకుండా వారి గ్రామంలో పెద్దలు,తండ పెద్దమనిషిజ్యోతి నాయక్ నిర్ణయించిన మద్దిగేరియా గుండ్యా రాత్రి మొత్తం జాగారం చేసి ఉదయము 5:00 నుండి రెండు తండాల వాసులు డప్పు మేళాలతో బంజారా పాటలతో నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామం ముందు గ్రామ దేవతకు ఆటను కోసి హెూలీ కావడిలో గ్రామ మద్దిగేరియా నాయక్ నిప్పు పెట్టడం జరిగినది. ఈ సందర్భంగా హ హెూలీ కామము మంటల్లో గ్రామస్తులందరూ మరియు చుట్టాలు నృత్యాలు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఈ నృత్యాల్లో పిల్లలు కానీ జంటలకు హెూలీ చుట్టూ ఎత్తుకొని కేరింతలు వేయడం జరుగుతుంది



తధానంతరం హెూలీ దానము అయిన తర్వాత గ్రామంలో ఉన్న డుడ్ అనగా గతంలో చేసిన హెూలీ తర్వాత పుట్టిన పిల్లలందరికీ డుడ్ చేయడము జరిగినది అదేవిధంగా రెండు గ్రామాల్లో 22 డుడ్ ఉన్న కుటుంబాలలో ఊరేగింపుగా వెళ్లి ఆడటం జరిగింది. అదేవిధంగా సాయంత్రం గ్రామస్తులందరూ కలిసి కావడీ కాల్చిన ప్రదేశానికి వెళ్లి ముక్కడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొనడం జరిగినది.

# ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బానోతు మోతిలాల్ నాయక్ జాయింట్ డైరెక్టర్ తెలంగాణ ఆరోగ్యశాఖ

మహబూబాబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 15




ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల శనివారం జిల్లా పట్టణంలోని శ్రీసత్య లయన్స్ కంటి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ దారావత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు (వైద్య శిబిరం ) నిర్వహించారు. గ్లకోమా అనేది కంటిలోని ఆప్టిక్ నరానికి నష్టం కలిగించే ఒక కంటి వ్యాధి. ఈ వ్యాధి సంక్రమిస్తే క్రమంగా దృష్టిని కోల్పోయేలా చేస్తుంది. ఇది సాధారణంగా ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు చూపించకపోయినా, తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకొని జాగ్రత్త వహించాలి.

**గ్లాకోమా సమాచారం / కారణం**

కంటిలోని ద్రవం సరిగా పారుదల కాకపోవడం వలన కంటిలోపల ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నాడి దెబ్బతింటుంది దానివలన గ్లోకోమా వ్యాధి వ్యాపించి చూపు కోల్పోయే ప్రభావం ఉంటుంది. ఈ వ్యాధికి ప్రారంభ దశలో గ్లోకోమాకు ఎలాంటి లక్షణాలు ఉండకపోవచ్చు కానీ, అది అభివృద్ధి చెందడం మొదలైతే కంటిచూపు మసకబారడం, పరిధియ దృష్టి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనికి నివారణ చికిత్స కంటి చుక్కలు, మందులు, లేజర్ చికిత్స శస్త్ర చికిత్స ద్వారా గ్లకోమాను నియంత్రించవచ్చు. కంటికి ఒత్తిడి తగ్గించడం ద్వారా దృష్టిని కాపాడుకోవచ్చు.

**నివారణ పద్ధతులు**

కంటిలో వచ్చే గ్లాకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. మధుమేహం, అధిక రక్తపోటు ఇతర ఆరోగ్య సమస్యలు గలవారు గ్లోకోమా ప్రమాద గురించి తెలిసి దానికి సంబంధించిన మాత్రలు వేసుకోవాలి. కంటికి సంబంధించిన గాయాలు కొన్ని మందులు గ్లోకోమాకు కారణం కావచ్చు కాబట్టి వాటిని ఏ విధంగా నియంత్రించాలో పరిసర ప్రాంతాలలో ఉండే డాక్టర్లను సంప్రదించి వాటి నియమ, నిబంధనలు, నివారణ గురించి తెలుసుకోవాలి.

గ్లోకోమా వ్యాధి ఎంత సాధారణంగా అంటే ఇది ఒక సాధారణ కంటి వ్యాధి. ఇది ఆప్టిక్ నరాల దెబ్బ తినడానికి దారితీస్తుంది. అదేవిధంగా కళ్ళ నుంచి మెదడుకు సమాచారం చేరవేసే ఆప్టిక్ నరాల దెబ్బతినవల్ల దృష్టిలోపం ఏర్పడి సరిగ్గా కనిపించదు. దానికి ముందే డాక్టర్ని సంప్రదించి అవగాహనగా తెలుసుకొని చికిత్స చేసుకోవాలి. దృష్టి నష్టం తాత్కాలింగా లేదా శాశ్వతంగా ఉండడం వలన కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బానోత్ మోతిలాల్ నాయక్ ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బానోతు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ గ్లాకోమా అనేది ఎంత సాధారణంగా కంటి చూపును నాశనం చేస్తుందో, బిపి మనిషికి ఏ విధంగా వస్తుందో అదే విధంగా కంటిలోని నరాలని దెబ్బతీస్తుంది. దానివలన చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దాదాపుగా సమాజంలో 40 సంవత్సరాలు దాటిన వారికి వందలో 40 మందికి, మరియు 80 సంవత్సరాలు దాటిన వారిలో ప్రతి వంద మందిలో 90 మందికి ఈ గ్లాకోమా వ్యాధి వచ్చే ఆస్కారం ఉంటుంది. సుమారు మన తెలంగాణ రాష్ట్రంలో నాలుగు నుంచి ఐదు లక్షల మందికి ఈ వ్యాధి ఉంటుంది. కానీ వారు కంటి పరీక్షలు చేయించుకోకపోవడం వలన వారికి వ్యాధి ఉంది అనే విషయం తెలవదు. ఒక హైదరాబాద్ పట్టణంలోనే లక్ష మంది ఉండొచ్చని అంచనా వేసిన ఆరోగ్యశాఖ. కావున ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఈ వారం రోజులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈరోజు చివరి రోజు కావడంతో మహబూబాబాద్ జిల్లాలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2006 నుంచి ఆరోగ్యశాఖ నందు జాయింట్ డైరెక్టర్గా కొనసాగుతూ రాష్ట్రమంతా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాను. ఇంకా 3 నెలలలో నా పదవీ విరమణ కార్యక్రమం ఉంటుంది ఈ సందర్భంగా మహబూబాబాద్ లో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఇన్ని సంవత్సరాల నా ఉద్యోగ సమయంలో మహబూబాబాద్ కి ఏదో చేయాలనే తపనతోనే ఉండేవాడిని, ఆ అవకాశం ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బానోత్ మోతిలాల్ నాయక్ ని కంటి హాస్పిటల్ యాజమాన్యం, మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ మోతిలాల్ నాయక్ ని సన్మానించడం జరిగింది.

కార్యక్రమంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్ కవిత, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, పిఆర్ఓ మోహన్ నాయక్, కంటి సహాయ వైద్యులు బానోతు లక్ష్మణ్, ఆంగోతు అఖిల్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, ఏఎన్ఎం దివ్య, సానియా, గణేష్, గ్లాకోమా వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.




# నూతన విద్య విదానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 15



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఏఐ(కృత్రిమ మేధా) ల్యాబ్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రాథమిక పాఠశాలల్లో వెనుకబడిన 3,4,5 తరగతుల్లోని 'సీ' గ్రేడ్ విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్, నేర్చుకోవడంతో వారిలో విద్యా ప్రమాణాలు మెరుగు పడేందుకు ఏఐ భోధన ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వెనుబడిన విద్యార్థులకు ఏఐ విద్య ఎంతో ఉపకరిస్తుందని, ఉపాధ్యాయులు నూతన విద్యా విధానంలో భోధన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల క్లస్టర్ హెచ్ఎం ఎర్రోజు విజయ్ కుమార్, ఏపీపీసీ చైర్మన్ స్వాతి, ఉపాధ్యాయులు కవిరాజు, ప్రదీప్, అంబాభవాని, అనూష, సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలకు సాగు నీరు విడుదల చేయాలి

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 15




పాడి పంటలకు సాగు నీరు విడుదల చేయాలని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ కార్యదర్శి ,ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మడిపల్లి శివారులో ఆకేరు వాగు బ్రిడ్జి పై ధర్నా చేశారు. ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు అశోద యాకూబ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ మండలంలోని మడిపల్లి,సోమవరపుకుంట, రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతుల పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, వరి పంట ఎండిపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఆదుకోనియెడల రైతులు ఆందోళనకు దిగవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం యాకయ్య,నలమాస సంపత్,బీరబోయిన వెంకట నారాయణ,కాసమల్ల వెంకటయ్య,బొంతు దేవరాజ్,దేవరాజ్ సురేష్,బానోత్ వెంకన్న,చీకటి సంపత్,సూర ఎలేందర్,మల్లెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17 నుండి శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం వార్షికోత్సవాల ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజు

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) మార్చి 15



సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో గల శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఆటిపాముల ఆనంద్, సహాయ కార్యదర్శి మంబిగారి ఆంజనేయులు, కోశాధికారి బూస శేఖర్, ఉపాధ్యక్షులు బోయిని జగదీశ్వర్ లు తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు మహిళలచే 108 కలశాల తో ఊరేగింపు, ధ్వజారోహణం, గోపూజ, విగ్నేశ్వర పూజ, గణపతి హోమం, మంగళవారం ఉదయం 8 గంటలకు నుండి ఆవాహిత దేవత పూజ, మన్యుసూక్త హోమము, మంత్ర హోమాలు, సాయంత్రం కుంకుమార్చన బుధవారం నాడు ఉదయం 8 గంటల నుండి ఆవాహిత దేవత పూజ అష్టోత్తర శత కలశాలతో స్వామివారికి అభిషేకము, ఆవాహిత దేవత హోమము, బలి ప్రదానము పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరగనున్నాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పంచముఖ హనుమాన్ స్వామి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

## -గిరిజన సేవాసంఘం అధ్యక్షులు చంద్రు నాయక్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వాల్మీకి బోయలను ఎస్టీ జాభితాలో చేర్చవద్దని గిరిజన సేవాసంఘం అధ్యక్షులు చంద్రు నాయక్, ప్రధాన కార్యదర్శి,రాధ కృష్ణ నాయక్, ఎరుకలి సంఘం అధ్యక్షుడు పెద్ద ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి,బాల స్వామిలు డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గిరిజన సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే. అరుణ పార్లమెంట్ లో వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మాట్లాడం ఎంత వరకు సమంజసమని గిరిజనుల ఓట్లతో గెలిచి కులాల మధ్య చిచ్చు పెట్టే విదంగా మాట్లాడటం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీలకు కొన్ని కట్టు బాట్లు ఉన్నాయని వేశ్యం, బాస్యం, కొన్ని సంప్రదాయాలు ఉన్నందున గిరిజనులుగా గుర్తించారని గుర్తు చేశారు. మీ స్వార్థ్య రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి పనులు ఎంపీ. డీకే అరుణ మాను కోవాలని హితావు పలికారు. పార్లమెంట్ సెగ్మెంట్ లో ఎక్కువ శాతం గిరిజనులే ఉన్నారని, ఆ విషయాన్ని గుర్తెరుగాలని మండిపడ్డారు. ఇప్పటి కైనా డీకే. అరుణ స్వార్ధ రాజకీయాల కోసం సంప్రదాయంగా కొనసాగుతున్న కులాల మధ్య చిచ్చు పెట్టవద్దని ఇలాంటివి మరొమారు పునరావృత్తం అయితే ఎస్టీ సంఘాల అద్వర్యంలో మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి సంఘం గౌరవ అధ్యక్షులు బాలస్వామి,ఎరుకల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వెంకటేష్, సేవా సంఘం ఉపాధ్యక్షులు. నారాయణ నాయక్, రాజాపేట పెద్ద తండా మాజి సర్పంచ్ జయరాం నాయక్, నర్సింహా నాయక్,కస్నా నాయక్,రాంబాబు నాయక్, ఎరుకలి శ్రీనివాసులు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థినిలకు ఉత్సాహపరుస్తున్న కౌడ శ్రీనివాస్ గుప్తా

**నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి మార్చి 15**
కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు విద్యార్థినిలకు పెన్నులు వస్తువులను అందజేస్తూ 10 జీపీఏతో మండల్లోనే ప్రథమ స్థానం సాధించి బాలికలు పాఠశాలకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు సంపాదించాలని విద్యార్థినీలు పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయని ఉత్తీర్ణులు కాలేమని ఎలాంటి క్షణికావేశానికి లోను కాకుండా జీవితంలో ముందుకు సాగాలి అలా ముందుకు సాగినప్పుడే అనుకున్న విజయం నెరవేరుతుందని తెలుపడం జరిగింది ఈ సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ యువనేత కౌడా శ్రీనివాస్ గుప్తా ప్రధాన ఉపాధ్యాయుడు ఎండి సజిత్ అలీ ఉపాధ్యాయ బృందం మరియు జగన్, ఏసు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది

# సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు



**తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 15**
విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఎస్సై ఆనందం, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్, వాట్సప్ కాల్ మాట్లాడవద్దని, అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి లింకులను ప్రెస్ చేయవద్దన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని, మహిళలు ఆపద సమయంలో డయల్ 100, షీ టీమ్ నెంబర్ 8712656935 కాల్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, శివకుమార్, ఫాణి, శ్రీకాంత్,షీ టీం సిబ్బంది పార్వతి, రమేష్,భరోసా సిబ్బంది జయశ్రీ, బేబీ తదితరులు పాల్గొన్నారు.







# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరెట్ దగ్గర ఐదవ రోజు నిరసనదీక్ష

**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 15**
పెద్ద గీత మాదిగ MMS రాష్ట్ర నాయకురాలు, మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ MRPS సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, కాశీపురం ఆంజనేయులు MRPS సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కోల్కుంద మోహన్ మాదిగ సదాశివపేట MRPS మండల అధ్యక్షుడు, MSP బంగారి గారి జనార్ధన్ మాదిగ సదాశివపేట మండలం అధ్యక్షుడు, నడిమింటి నరసింహులు మాదిగ, ఎర్ర శాంతయ్య, అంతయ్య పల్లి రాములు ఆత్మకూర్, పేరుపల్లి లక్ష్మణ్ మాదిగ ఆత్మకూర్ గ్రామ అధ్యక్షుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాచారంలో ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**




దళిత సంఘాల జేఏసీ నాచారం కన్వీనర్ కరాటే శ్రీరామ్ ఆధ్వర్యంలో కాన్షీరామ్ 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల జేఏసీ నాయకులు అతిథులుగా హాజరై కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రసన్నకుమార్,నల్ల రాధాకృష్ణ, వేముల మారయ్య, హెచ్ఆర్ మోహన్, కొరపాక అంజి, నల్ల బాబు, వెంకటేశ్వర్లు, బొజ్జ యాదగిరి, టీచర్ అమరేందర్, పటేల్ కృష్ణ, గద్ద యుగేందర్, నరేష్, తాటికాయల కుమార్, జహంగీర్, మహేష్, దొంతుల శ్రీను, రమేష్, డీసీఎం రవి, అశోక్ బాబు, రామకృష్ణారెడ్డి, సురేందర్,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్ ను ఘనంగా సన్మానించిన బొజ్జ యాదగిరి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



దళితుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న కరాటే శ్రీరామ్ నాచారం దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరి,కరాటే శ్రీరామ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ నాయకులు, దళిత జన సమితి నాయకులు పాల్గొన్నారు.